


# వార్త మిర్రర్
తెలుగు దినపత్రిక

శనివారం,
జూలై 12, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-



## కోర్టుల్లో కేసులు పడకుండా చూడండి

**బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై సీఎం రేవంత్**

**సామాజిక సామరస్యం దెబ్బతినకుండా చూడాలి**

**బీసీ సంఘాలతో సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి**

**హైకోర్టు, సుప్రీంలో కేవియట్లు వేయాలి: ఆర్.కృష్ణయ్య**

హైదరాబాద్:రాష్ట్రంలోని వెనుకబడిన వర్గాల ప్రజలకు వారి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు దక్కేంతవరకు అందరం కలిసి కాపలా కాద్దామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అన్నారు. 'మా ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంది. మా పక్షం నుంచి పూర్తిస్థాయిలో మద్దతుగా ఉంటాం. ఏం జరుగుతుందనేది గమనిస్తూనే ఉంటాం. మీరు కూడా కాపలా కాయాలి. బీసీ రిజర్వేషన్లపై న్యాయపరమైన చిక్కులు రాకుండా చూసుకోవాలి'అని బీసీ సంఘాల నేతలతో సీఎం అన్నట్లు తెలిసింది.

2లో

## వందలాది మంది దౌత్యవేత్తలు, సివిల్ సర్వెంట్లకు ట్రంప్ ప్రభుత్వం షాక్!

- తొలగించేందుకు అమెరికా సిద్ధం
- తొలగింపు జాబితాలో 1107 మంది సివిల్ సర్వెంట్లు, 246 మంది దౌత్యవేత్తలు
- లేఆఫ్ నోటీసులు జారీ చేసినట్లు సంబంధిత వర్గాలు వెల్లడి



2లో

## రాజాసింగ్ రాజీనామాకు బీజేపీ ఆమోదం

- పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా వ్యవహరించనందువల్లేనని వెల్లడి
- ఎమ్మెల్యే పదవిపై అనర్హత వేటు వేసేలా త్వరలో స్పీకర్‌కు లేఖ?
- చివరి శ్వాస దాకా హిందుత్వం కోసం పనిచేస్తా.. రాజాసింగ్ స్పష్టీకరణ



## హిందీని గుడ్డిగా వ్యతిరేకించడం సరికాదు: పవన్ కళ్యాణ్

రాజభాషా స్వర్ణోత్సవంలో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ హిందీని గుడ్డిగా వ్యతిరేకించడం సరికాదని అన్నారు. హిందీని ప్రేమించాలని, దానిని స్వీకరించాలని, దానిని ప్రోత్సహించేందుకు మనందరం కలిసి సంకల్పించుకుందామని పిలుపునిచ్చారు. హిందీని వ్యతిరేకించడం అంటే రాబోయే తరాల అభివృద్ధిని అడ్డుకోవడమే అవుతుందని అభిప్రాయపడ్డారు. మనం విదేశీ భాషలను నేర్చుకోగలిగితే, హిందీ గురించి ఎందుకు వెనుకాడాలని ప్రశ్నించారు. దక్షిణాది సినిమాలు 31 శాతం హిందీలో డబ్బింగ్ చేసిన విడుదల చేయడం వల్ల ఎంతో ఆదాయాన్ని తెచ్చిపెడుతున్నాయని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా హిందీని సులభంగా అర్థం చేసుకోవచ్చునని అన్నారు. తాను వ్యక్తిగతంగా సోషల్ మీడియాలో హిందీని ఉపయోగిస్తానని తెలిపారు. మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఎ.పి.జె. అబ్దుల్ కలాంను గుర్తుచేసుకుంటూ భాష హృదయాలను అనుసంధానించాలని అన్నారు. ఈ దృక్కోణం నుండి హిందీని చూద్దామని కలాం అన్న మాటలను పవన్ కళ్యాణ్ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ సంస్థల నుండి పలు హిందీ ప్రచురణలను ఆవిష్కరించారు. రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్, ప్రొఫెసర్ మాణిక్యాంబ, ప్రొఫెసర్ అనంత్ కృష్ణన్ తదితరులు ప్రసంగించారు.



## రోహిత్‌ను ఆత్మహత్యకు ప్రేరేపించిన వారికి ఉన్నత పదవులా?

- ఇప్పటి బీజేపీ అధ్యక్షుడు రాంచందర్‌రావు... అప్పుడు హెచ్‌సీయూ వద్ద ధర్నా చేసి రోహిత్‌పై ఒత్తిడి తెచ్చారు
- దళితులను ఇబ్బందిపెట్టే వారికి బీజేపీ పట్టం కడుతోంది
- ఢిల్లీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

2లో

## ఎన్నికల హైజాక్‌కు బీజేపీ కుట్ర



**బీజేపీ కోసమే ఈసీ పనిచేస్తోంది**

**కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ**

**రాజ్యాంగం నుంచి సెక్యులరిజం, సోషలిజాన్ని తొలగించే కుట్ర: ఖర్గే**

భువనేశ్వర్, జూలై 11: మహారాష్ట్రలో మాదిరిగా బిహార్లోనూ ఎన్నికల హైజాక్‌కు బీజేపీ ప్రయత్నాలు చేస్తోందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ మరోసారి ఆరోపించారు. ఎన్నికల కమిషన్ (ఈసీ) తన విధులు తాను నిర్వర్తించకుండా.. అధికార పార్టీ కోసమే పనిచేస్తోందన్నారు. శుక్రవారం ఒడిసా రాజధాని భువనేశ్వర్‌లో కాంగ్రెస్ నిర్వహించిన 'సంవిధాన్ బచావో సమావేశ్'లో ఆయన మాట్లాడారు. ఈ ఏడాది చివరిలో జరిగే బిహార్ ఎన్నికలను హైజాక్ చేయకుండా బీజేపీని అడ్డుకోవాలని ఇండి యా కూటమి పార్టీలు నిర్ణయించాయని తెలిపారు. ఆ పార్టీ దేశవ్యాప్తంగా రాజ్యాంగంపై దాడిచేస్తోందన్నారు. 'బీజేపీ తన ప్రభుత్వాన్ని ఐదారుగురు పారిశ్రామికవేత్తల కోసమే నడుపుతోంది. సాధారణ ప్రజల కోసం అది

2లో



## ప్రాజెక్టులపై ఆధారాలతో వచ్చి మాట్లాడతాం

**నదీ జలాలపై సీఎంది 'కవర్ పాయింట్ ప్రజెంటేషన్'**

**కేబినెట్ నిర్ణయాలు,నోట్ అడిగితే ఇవ్వడం లేదు**

**కమిషన్‌కు ఇచ్చిన వివరాలు మాకెందుకు ఇవ్వరు?**

**కాళేశ్వరంపై కమిషన్‌కు అదనపు వివరాలు అందజేత**

2లో

## స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌దే విజయం

**90% కైవసం చేసుకుంటాం: కోమటిరెడ్డి కాంగ్రెసతోనే న్యాయం: దామోదర బీఆర్ఎస్ పాలనలో అధోగతి: జూపల్లి**

ఆమనగల్లు: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధిస్తుందని, 90 శాతం స్థానాలు కైవసం చేసుకుంటామని మంత్రి కోమటి రెడ్డి వెంకట్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో సుపరిపాలన కొనసాగుతోందని, ప్రభుత్వ పథకాల ద్వారా ప్రజలంతా కష్టాల నుంచి వైదొలిగి సంతోషంగా ఉన్నారని చెప్పారు. రంగారెడ్డి జిల్లా మాడ్గుల మండల కేంద్రంలో శుక్రవారం మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు పర్యటించారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి, కలెక్టర్ నారాయణరెడ్డిలతో కలిసి మాడ్గుల మండల



2లో




## ఇంజనీరింగ్ కళాశాలలకు హైకోర్టులో చుక్కెదురు

# వందలాది మంది దౌత్యవేత్తలు, సివిల్ సర్వెంట్లకు ట్రంప్ ప్రభుత్వం షాక్!

డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం వందల సంఖ్యలో ఉన్నతాధికారులను తొలగించేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఈ తొలగింపు జాబితాలో 1,107 మంది సివిల్ సర్వెంట్లు, స్థానికంగా పనిచేస్తున్న 246 మంది దౌత్యవేత్తలు ఉన్నారని సమాచారం. సంబంధిత వర్గాల సమాచారం మేరకు, వీరికి లేఆఫ్ నోటీసుల జారీ ప్రక్రియ ప్రారంభమైంది. నోటీసులు అందుకున్న దౌత్యవేత్తలు, సివిల్ సర్వెంట్లు 120 రోజుల పాటు సెలవుల్లో ఉంటారని, ఆ తర్వాత వారిని అధికారికంగా ఉద్యోగం నుంచి తొలగించనున్నట్లు తెలుస్తోంది. అయితే, వీరిలో ఎక్కువ మందికి 60 రోజుల సమయం మాత్రమే ఇచ్చినట్లు సమాచారం. శాఖల పునర్వ్యవస్థీకరణలో భాగంగా దౌత్య ప్రాధాన్యతలపై దృష్టి సారించామని తాజా నోటీసుల్లో పేర్కొన్నట్లు తెలుస్తోంది. ట్రంప్, విదేశాంగ మంత్రి మార్కో రుబియోతో పాటు వారి మిత్రపక్షాలు ఈ నిర్ణయాన్ని సమర్థిస్తున్నాయి. అయితే, ప్రస్తుత మరియు మాజీ దౌత్యవేత్తలు మాత్రం దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఈ చర్యల వలన విదేశాల్లో ఇప్పటికే ఉన్న ముప్పుతో పాటు భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనే సామర్థ్యం బలహీనపడుతుందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉద్యోగాల కోతలను నిలిపివేయాలని కోరుతూ అమెరికన్ ఫారెన్ సర్వీసెస్ అసోసియేషన్ గత నెలలోనే ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. విదేశీ సేవలు అందించే ఈ విభాగానికి అంతరాయం కలిగించడం జాతీయ ప్రయోజనాలను ప్రమాదంలో పడేస్తుందని, ప్రపంచవ్యాప్తంగా ఉన్న అమెరికన్లపై దీని ప్రభావం పడుతుందని సంస్థ అధ్యక్షుడు టామ్ ఆందోళన వ్యక్తం చేశారు.

## రాజాసింగ్ రాజీనామాకు బీజేపీ ఆమోదం

హైదరాబాద్:గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్‌కు బీజేపీ షాక్ ఇచ్చింది. అనూహ్యంగా పది రోజుల వ్యవధిలోనే ఆయన రాజీనామాను పార్టీ జాతీయ నాయకత్వం ఆమోదించింది. గత నెల 30న ఆయన పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. నాటి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అదే రోజు ఆయన రాజీనామా లేఖను జాతీయ నాయకత్వానికి నివేదించారు. "రాజీనామా లేఖలో మీరు ప్రస్తావించిన అంశాలు అసంబద్ధంగా ఉన్నాయి. పార్టీ సిద్ధాంతానికి, ప్రాథమిక సూత్రాలకు పొంతన లేకుండా ఉన్నాయి. మీ రాజీనామాను పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఆదేశాల మేరకు ఆమోదిస్తున్నాం" అని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్‌సింగ్.. రాజాసింగ్‌కు లేఖ రాశారు. కాగా, పార్టీ రాష్ట్ర అధ్యక్ష ఎన్నిక సందర్భంగా రాజాసింగ్ చేసిన విమర్శలను బీజేపీ జాతీయ నాయకత్వం సీరియస్‌గా తీసుకుంది. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్.రాంచందర్‌రావు ఎన్నికపై బహిరంగ విమర్శలు చేశారు. రాష్ట్ర పార్టీ ఇన్‌చార్జ్‌లు సునీల్ బన్సల్, అభయ్ పాటిల్‌తో పాటు కేంద్ర మంత్రి, రాష్ట్ర పార్టీ అధ్యక్ష ఎన్నిక రిటర్నింగ్ అధికారి శోభ కూడా రాజాసింగ్ వైఖరిని తప్పుబడుతూ జాతీయ నాయకత్వానికి అదే రోజు నివేదించారు. అప్పటికే ఒకమారు సస్పెన్షన్‌కు గురై, ఏడాది అనంతరం, తిరిగి పార్టీలోకి వచ్చిన రాజాసింగ్, ఆ తర్వాత కూడా పలుమార్లు రాష్ట్ర పార్టీ ముఖ్యులపై బహిరంగ విమర్శలు చేశారు. కేంద్ర మంత్రి, నాటి రాష్ట్రపార్టీ అధ్యక్షుడు కిషన్‌రెడ్డిపైనా ఆరోపణలు చేశారు. చివరకు పార్టీ రాష్ట్ర కార్యాలయం వేదికగా గుప్పించిన విమర్శలు, పార్టీ జాతీయ నాయకత్వం ఆయనకు షాక్ ఇచ్చేలా చేశాయి. ఆవేశంలో ఆయన రాజీనామా చేసినా.. ఆ తర్వాత పార్టీలోకి తిరిగి వచ్చేందుకు రాజాసింగ్ ప్రయత్నాలు చేసుకున్నట్లు ప్రచారం జరిగింది. అయితే, జాతీయ నాయకత్వం సీరియస్‌గా ఉందన్న విషయం గ్రహించి, ఒకరిద్దరు ముఖ్యనేతలు సైతం ఆయనకు అండగా నిలిచేందుకు వెనుకడుగు వేశారని పార్టీ వర్గాలు తెలిపాయి.

## ఎన్నికల హైజాక్‌కు బీజేపీ కుట్ర

(మొదటి పేజీ తరువాయి)

పనిచేయదు. నీరు, అడవులు, భూములు గిరిజనులకు చెందినవి. ఒడిసాలోని బీజేపీ ప్రభుత్వం షెడ్యూల్ ఏరియాలను విస్తరించే పంచాయతీల చట్టాన్ని అమలు చేయడం లేదు. అటవీ హక్కుల పట్టాలను గిరిజనులకు అందజేయడం లేదు. మేమొస్తే పెసా, గిరిజనుల చట్టాలను అమలు చేస్తాం. గిరిజనులకు వారి భూములను వారికి అప్పగిస్తాం. గతంలో ఒడిసా రాష్ట్రాన్ని బీజేడీ సర్కారు దోచుకుంది. ఇప్పుడు బీజేపీ ప్రభుత్వం ఆ పనిచేస్తోంది' అని ఆయన విమర్శించారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మాట్లాడుతూ కాషాయ పార్టీ.. రాజ్యాంగాన్ని మార్చాలని పనిగా పెట్టుకుందని.. రాజ్యాంగం నుంచి సెక్యులరిజం, సోషలిజాన్ని తొలగించేందుకు ఆ పార్టీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆరోపించారు. బీజేపీ ఏలుబడిలో గిరిజనులు, దళితులు, మహిళలు, యువత సురక్షితంగా లేరన్నారు. పేదలను, గిరిజనులకు కాపాడేందుకు కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీ ఏ ప్రభుత్వం 2006లో అటవీ హక్కుల చట్టం తెచ్చిందని, అయితే మోదీ సర్కారు దానిని అమలు చేయడం లేదని ఆక్షేపించారు. పరిశ్రమల పేరిట ప్రతి చోటా అడవులను నాశనం చేస్తోందన్నారు. కాంగ్రెస్ దేశంలో 160 ప్రభుత్వ రంగ సంస్థ(పీఎసయూ)లను ఏర్పాటుచేస్తే.. వాటిలో 23 సంస్థలను బీజేపీ ప్రైవేటీకరించిందన్నారు. కాంగ్రెస్ సృష్టించిన ప్రజాసంపదను తన మిత్రులకు మోదీ అమ్మేస్తున్నారని ఖర్గే ఆరోపించారు.

## స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌దే విజయం

(మొదటి పేజీ తరువాయి)

కేంద్రంలో రూ.12.70 కోట్లతో నూతనంగా నిర్మించే 30 పడకల ఆస్పత్రి భవనానికి మంత్రి దామోదర శంకుస్థాపన చేశారు. ఆమనగల్లు మండలం కోనాపూర్ నుంచి మాడ్గుల మండల కేంద్రం వరకు రూ. 45 కోట్లతో చేపట్టే, మాడ్గుల నుంచి అందుగులకు రూ.30 కోట్లతో నిర్మించే బీటీ డబుల్ రోడ్డు విస్తరణ పనులకు మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి శంకుస్థాపనలు చేశారు. 220 మందికి కల్యాణలక్ష్మి చెక్కులను మంత్రి జూపల్లి పంపిణీ చేశారు. అనంతరం వాసవి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సభలో మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెసకు విజయసోపానమన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రతి హామీని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజాప్రభుత్వం నెరవేరుస్తూ 18 నెలల పాలనలో ప్రజలకు మరింత చేరువైందని పేర్కొన్నారు.

## ఇంజనీరింగ్ కళాశాలలకు హైకోర్టులో చుక్కెదురు

ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలలకు హైకోర్టులో చుక్కెదురయింది. ఫీజులు పెంచాలని దాఖలు చేసిన పిటిషన్లను హైకోర్టు కొట్టివేసింది. ఫీజుల పెంపు కోసం ఇచ్చిన వినతులపై ఫీజుల నియంత్రణ కమిటికి(టిఎఎఫ్ఆర్‌సి) ఆరు వారాల్లో నిర్ణయం తీసుకుని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని ఆదేశించింది. ఫీజుల పెంచడాన్ని ప్రభుత్వ నిరాకరణను సవాల్ చేస్తూ సుమారు 11 ఇంజనీరింగ్ కళాశాలలు పిటిషన్లు దాఖలు చేశారు. తాజాగా శుక్రవారం మరోసారి విచారణ చేపట్టిన జస్టిస్ కె. లక్ష్మణ్ ధర్మాసనం ప్రైవేటు కళాశాలల పిటిషన్లు కొట్టివేసింది. మూడేళ్లకోసారి కళాశాలలను పరిశీలించి పెంపుపై నిర్ణయం తీసుకోలేదని, 15మంది సభ్యులు ఉన్న కమిటీ నిర్ణయంలో జాప్యమెందుకని కోర్టు టిఎఎఫ్ఆర్‌సిని ప్రశ్నించింది. దీంతో పాటు టిఎఎఫ్ఆర్‌సిపై ఎందుకు ఒత్తిడి తీసుకురాలేదని, కౌన్సిలింగ్ పూర్తయ్యాక పిటిషన్‌లు వేయడం ఏమిటని కళాశాలలను సైతం ధర్మాసనం ప్రశ్నించింది. ప్రభుత్వం తీసుకునే తుది నిర్ణయంపైనే ఫీజుల పెంపు ఆధారపడి ఉంటుందని ధర్మాసనం స్పష్టం చేసింది.





# భూతల స్వర్గం శ్రీనగర్ ప్రాంతం.. సుందర పర్యాటక ప్రాంతాలెన్నో..!

### దాల్ సరస్సులో అద్భుతమైన అన్యాదశ దృశ్యాలు!

### అందంతోపాటు చారిత్రక రాజకీయ ప్రాముఖ్యత.తో ప్రసిద్ధి చెందిన లాల్ చౌక్ క్లాక్ టవర్!

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : భారతదేశంలో ఎక్కడ లేని విధంగా కాశ్మీర్ ప్రాంత వాతావరణం చాలా ఆకర్షణంగా, అద్భుతంగా ఉంటుంది ప్రతి సంవత్సరం లక్షలాదిమంది కాశ్మీర్ లో పర్యాటకులు విచ్చేస్తారు. మార్చి నుంచి అక్టోబర్ వరకు ఇక్కడి వాతావరణం చాలా ఆహ్లాదకరంగా ఉంటుంది దేశ నలుమూలల నుంచి లక్షలాదిమంది పర్యాటకులు కాశ్మీర్ ను సందర్శిస్తారు. వంగూరి లక్ష్మణ్ యాదవ్ మాట్లాడుతూ...శ్రీనగర్ లోని లాల్ చౌక్ క్లాక్ టవర్ పర్యాటకులను ఒక ఆకర్షణంగా ఉందని అందంతో పాటు చారిత్రక, రాజకీయ ప్రాముఖ్యతతో ప్రసిద్ధి చెందిందని అన్నారు, అదేవిధంగా దాల్ సరస్సు కాశ్మీర్ పర్యాటక పరిశ్రమకు ఒక చిహ్నంగా ఉందని తెలిపారు. హిమాలయాల పట్టణ సరస్సు, ఇది ఐదు బేసిన్లు గా ఒకదానితో ఒకటి బాగా అనుసంధానించబడిన అనేక కాలువలను కలిగి ఉంది. డాల్ సరస్సులో పుష్కలంగా చాపలు ఉన్నాయి సరసు పై కేంద్రీకృతమై ఉన్న ఈ ప్రాంతంలో మత్స్య సంపద రెండవ అతిపెద్ద పరిశ్రమ. దాని మూడు వైపులా మంచుతో కప్పబడిన పర్వతాలతో చుట్టుముట్ట పడ్డాయని దాని యొక్క మెరిసే నిషిద్ధ జలాలు నిస్సందేహంగా భారతదేశంలోని అత్యంత అందమైన సరస్సుల్లో ఇది ఒకటి అని తెలిపారు వంగూరి లక్ష్మణ్ యాదవ్, సరస్సు తీరాల వెంట అనేక తోటలు, పండ్ల తోటలతో హౌస్ బోట్లు, దాల్ సరస్సు దృశ్యాలతో చెరగని అద్భుతమైన ఆనందంతో అనేక అద్భుత దృశ్యాలు ఏర్పడతాయి ఇది పర్యాటకులను సరస్సులో శృంగారభరితమైన మరియు ప్రశాంతమైన రైడ్ కు వెళ్లడం. హౌస్ బోట్లో అలలపై నీటిపై తేలుతున్నప్పుడు వారి నరాలను శాంతపరచడానికి






ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటాయని డాల్ సరస్సు యొక్క అద్భుతమైన దృశ్యాలు అత్యంతమైన అన్యాదశ దృశ్యాలను ప్రతి ఒక్కరు అనుభవించాలి ఈ ప్రాంతాన్ని సందర్శించాలని తెలిపారు. వంగూరి లక్ష్మణ్ యాదవ్

## రోహిత్‌ను ఆత్మహత్యకు ప్రేరేపించిన వారికి ఉన్నత పదవులా?

న్యూఢిల్లీ: పరిశోధక విద్యార్థి రోహిత్ వేములను ఆత్మహత్యకు ప్రేరేపించిన వారికి బీజేపీ పెద్దపీట వేసి, ఉన్నత పదవులను కట్టబెట్టిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ధ్వజమెత్తారు. అప్పట్లో ఎమ్మెల్సీగా ఉన్న ప్రస్తుత బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు హెచ్‌సీయూ ఎదుట ఆందోళన చేశారని గుర్తు చేశారు. రాంచందర్‌రావు ఒత్తిడి కారణంగా ఆ సమయంలో అంబేద్కర్ స్టూడెంట్ అసోసియేషన్‌లో ఉన్న విద్యార్థులపై యూనివర్సిటీ చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. ఇంతటి ఘటనకు కారకుడైన రాంచందర్‌రావుపై చర్యలు తీసుకోకుండా అధ్యక్ష పదవి ఇచ్చి న బీజేపీ దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. శుక్రవారం ఢిల్లీలోని ఏఐసీసీ కేంద్ర కార్యాలయంలో ఏఐసీసీ ఎస్సీ విభాగం చైర్మన్ రాజేంద్ర పాల్ గౌతమ్‌తో కలిసి భట్టి మీడియాతో మాట్లాడారు. రోహిత్ వేముల కేసును తాము పునర్విచారణ చేసేందుకు కోర్టును ఆశ్రయించినట్లు భట్టి చెప్పారు. అతని మృతికి కారకులైన వారిని వదిలేది లేదని హెచ్చరించారు. రోహిత్ ఆత్మహత్య వంటి ఘటనలు దేశంలో పునరావృతం కాకుండా ఉండేందుకు ముందుగా రాష్ట్రంలో ప్రత్యేక చట్టాన్ని తెస్తున్నట్లు చెప్పారు. 'హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో అడ్మిషన్లు తీసుకునే దళిత విద్యార్థులందరికీ అడ్మిషన్‌తోపాటు ఇంత విషం, ఒక తాడును కూడా ఇస్తే ఉరి వేసుకోవడానికి పనికొస్తుందని రోహిత్ వేముల వీసీకి రాసిన సూసైడ్ నోట్‌లో ఉంది. అప్పట్లో ఈ సూసైడ్ నోట్ దేశ ప్రజల మనసులను కలచివేసింది. వర్సిటీలో ఆత్మగౌరవంతో బతకడానికి కావలసిన హక్కులు కల్పించండి అంటూ అంబేద్కర్ స్టూడెంట్స్ అసోసియేషన్ యూనివర్సిటీలో జరుగుతున్న ఘటనలపై వీసీకి వినతి పత్రం ఇచ్చి ంది. ఈ పరిణామాన్ని జీర్ణించుకోలేని వర్సిటీ ఏబీవీపీ యూనిట్ అధ్యక్షుడు సుశీల్ కుమార్.. రోహిత్‌తోపాటు మరో నలుగురు అంబేద్కర్ స్టూడెంట్స్ అసోసియేషన్ సభ్యులను దేశద్రోహులుగా చిత్రీకరిస్తూ వీసీకి ఫిర్యాదు చేశారు. ఆ నలుగురిపై పోలీసు కేసులు పెట్టి చర్యలు తీసుకోవాలని వీసీపై ఒత్తిడి తీసుకురావడమే కాకుండా, కేంద్ర మానవ వనరుల శాఖ నుంచి నుంచి వీసీపై ఒత్తిడి తెచ్చారు. అదే సమయంలో ఎమ్మెల్సీ రాంచందర్‌రావు ఒత్తిడి తేవడంతో పోలీసులు యూనియన్ సభ్యులపై కేసులు నమోదు చేశారు. నలుమూలల నుంచి వచ్చి న ఒత్తిడిని తట్టుకోలేక వర్సిటీ అధికారులు రోహిత్‌తోపాటు మరో నలుగురిని సస్పెండ్ చేయడంతో గత్యంతరం లేక రోహిత్ ఆత్మహత్యకు పాల్పడ్డారు'అని భట్టి విక్రమార్క చెప్పారు. పోలీసులపై ఒత్తిడి తెచ్చి కేసు నమోదు చేయించిన నాటి ఎమ్మెల్సీ రాంచందర్‌రావును ఇటీవల బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించారని, రోహిత్ ఆత్మహత్యకు ప్రధాన కారకుడుగా భావిస్తున్న సుశీల్ కుమార్‌ను ఢిల్లీలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా నియమించారని మండిపడ్డారు. ఇటీవల కాలంలో బీఆర్ఎస్ నేతలు మితిమీరి వ్యాఖ్యలు చేస్తున్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆరోపించారు. మాజీ సీఎం కేసీఆర్ అసెంబ్లీకి ఎందుకు రావడం లేదో, వారి నిర్ణయం ఏంటనేది వారికే తెలియదన్నారు. వీటిపై తాము ప్రశ్నిస్తే.. మితిమీరిన మాటలు మాట్లాడుతూ విచిత్రంగా ప్రవర్తిస్తున్నారని చెప్పారు. శుక్రవారం ఢిల్లీలో భట్టి మీడియాతో చిట్‌చాట్ చేశారు. 'మా ప్రభుత్వంలో ఎటువంటి ఇబ్బందులు లేవు. పవర్ షేరింగ్ అనేది ఏమీ లేదు. అందరం కలిసి టీం వర్క్‌గా పనిచేస్తున్నాం. మా ప్రభుత్వం బాగుంది. ఎన్నికల్లో ఇచ్చి న హామీలను ఒక్కోటి పూర్తిస్థాయిలో అమలు చేస్తూ ముందుకెళ్తున్నాం. ప్రజల నుంచి ప్రశంసలు అందుకుంటున్నాం. మహిళలకు ఉచిత బస్సు క్లిక్ అయ్యింది.. ఎంచక్కా మహిళలంతా ఉచితంగా ప్రయాణం చేస్తున్నారు. ఇంకా ఎన్నో అభివృద్ధి పనులు చేస్తున్నాం. ఫోర్త్‌సిటీ పనులు జరుగుతున్నాయి, మూసీ సుందరీకరణను కచ్చితంగా ఈ హయాంలోనే పూర్తి చేస్తాం. రీజినల్ రింగ్ రోడ్ కూడా వస్తుంది. రాష్ట్రంలో ఎట్టి పరిస్థితుల్లోనూ డబుల్ ఇంజిన్ సర్కార్ రాదు.

## ప్రాజెక్టులపై ఆధారాలతో వచ్చి మాట్లాడతాం

హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి దమ్ముంటే రాష్ట్రం లోని సాగునీటి ప్రాజెక్టులపై సమగ్ర చర్చకు ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటుచేయాలని బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు సవాల్ చేశారు. తాము పూర్తి సమాచారంతో వచ్చి అసెంబ్లీలో మాట్లాడుతామని ప్రకటించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అంత ర్భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్‌లపై రాష్ట్ర మం త్రివర్గ సమావేశాల్లో ఆరుసార్లు నిర్ణయాలు జరిగాయని, శాసన సభలో మూడుమార్లు ఆమోదం పొందాయని తెలిపారు. కేబిన ెట్, అసెంబ్లీ సమావేశాల తేదీలు, అందులో జరిగిన చర్చ, ఇతర అంశాల వివరాలను కాళేశ్వరంపై విచారణ జరుపుతున్న 'పీసీ ఘోష్ కమిషన్'కు అందజేసినట్లు చెప్పారు. కేబినెట్ నిర్ణయాల కంటే శాసనసభ ఆమోదం మరింత ఉత్తమం అని వ్యాఖ్యా నించారు. బీఆర్ఎస్ నేతలు సి.లక్ష్మారెడ్డి, స్యుదీర్‌రెడ్డి, లక్ష్మా రెడ్డి, వెంకటేశ్, ఎర్రోళ్ల శ్రీనివాస్ తదితరులతో కలిసి శుక్రవారం ఉదయం 11 గంటలకు పీసీ ఘోష్ కమిషన్‌ను కలిసి కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన అదనపు సమాచారాన్ని హరీశ్‌రావు అందజేశారు. అనంతరం బీఆర్‌కే భవన్ వద్ద హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. 'కమిషన్‌కు మా వద్ద ఉన్న అదనపు సమాచారం అందజేశాం. ఈ అంశానికి సంబం ధించిన డాక్యుమెంట్లు ప్రభుత్వం వద్ద ఉన్నందున గతంలో తీసు కున్న కేబినెట్ నిర్ణయాలు, కేబినెట్ నోట్ తదితర సమాచారం కోసం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, జీఏడీ, నీటిపారుదల శాఖ కార్యదర్శులకు లేఖలు రాసినా స్పందన లేదు. దీంతో మాకు అందుబాటులో ఉన్న సమాచారాన్ని క్రోడీకరించి నోట్ అందజేశాం. ప్రభుత్వం వద్ద పూర్తి వివరాలు ఉన్నా కమిషన్‌కు అందజేసిన సమాచారం మాకు ఇచ్చేందుకు ముందుకు రావడం లేదు. ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరించకుండా కమిషన్‌ను తప్పుదోవ పట్టించేలా వివరాలు ఇస్తోందని మాకు అనుమానాలు ఉన్నాయి'అని హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. 'సీఎం రేవంత్‌రెడ్డి ప్రజాభవన్ వేదికగా 50 ఏండ్ల ద్రోహ చరిత్రపై ఇచ్చింది పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కాదు. అది 'కవర్ పాయింట్ ప్రజెంటేషన్'. కృష్ణా నదీ జలాల్లో గత ప్రభుత్వం 299:512 నిష్పత్తిలో వినియోగానికి శాశ్వత ఒప్పందం చేసుకుని సంతకాలు పెట్టిందని రేవంత్ పదేపదే పచ్చి అబద్ధాలు చెప్తున్నారు.



## స్ఫూర్తి మహిళ డిగ్రీ కళాశాలలో ఘనంగా బోనాల ఉత్సవాలు

### తెలంగాణలో సంస్కృతి సంప్రదాయాలకు బోనాలు ప్రతీక: స్ఫూర్తి విద్యాసంస్థల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్

రామంతపూర్ వార్త మిర్రర్ ప్రతినిధి : రామంతపూర్ లోని స్ఫూర్తి మహిళ డిగ్రీ కళాశాలలో బోనాల పండుగను శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. విద్యార్థినులందరూ బోనాలు ఎత్తుకొని అమ్మవారికి సమర్పించారు. అనంతరం కళాశాలలో తీన్మార్, డీజే డాన్సులతో ఉత్సాహంగా ఆడి పాడారు. కళాశాల నుంచి రామంతపూర్ ప్రధాన రహదారిలోని కట్టమైసమ్మ ఆలయానికి చేరుకొని బోనాలను సమర్పించారు. మహా జాతరను తలపించిన బోనాల ఉత్సవాలను భక్తులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్ఫూర్తి మహిళ డిగ్రీ కళాశాల చైర్మన్ సురేష్ గౌడ్ పాల్గొని ఉత్సవాల సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో సంస్కృతి సంప్రదాయానికి బోనాలకు ప్రత్యేకమని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ విజయలక్ష్మి, అధ్యాపకులు, విద్యార్థినీలు పాల్గొన్నారు



## మాజీ మంత్రి మోత్కుపల్లి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య సంతోష్ నాయక్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి యాదాద్రి భువనగిరి జిల్లా యాదిరిగుట్ట మండల కేంద్రంలో మాజీ మంత్రివర్యులు మోత్కుపల్లి నర్సింలు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. వారి వెంట లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య సంతోష్ నాయక్ యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామివారిని దర్శించుకుని, సన్నిధి హొటల్ నిర్వహించిన పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని వారిని ఘనంగా సన్మానించడం జరిగింది, అలాగే భూక్య సంతోష్ నాయక్ మాట్లాడుతూ, ఆలేరు నియోజవర్గం నుండి ఆరు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన దళిత జాతి ముద్దుబిడ్డ అట్టడుగు వర్గాల ఆశాజ్యోతి, పేదల పెన్నిధి, ఆపదలో ఉన్న వారిని ఆదుకునే నాయకుడు ఆలేరు నియోజకవర్గం అభివృద్ధి వైపు నడిపించిన మహనీయుడు, ఉమ్మడి రాష్ట్రానికి మంత్రిగా తన సేవలను అందించారు నేటికి వారి అభిమానులు వేల సంఖ్యలో ఉండడం గమనార్హం, వారు చేసిన అభివృద్ధి నేటికే సజావుగా కొనసాగుతూనే ఉన్నాయి వారు కట్టించిన సాంఘిక సంక్షేమ హాస్టల్స్ కావచ్చు రోడ్స్ కావచ్చు రైతులకు కరెంట్ రావచ్చు, ఇలా చెప్పుకుంటే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు గారివి ఇండపెండెన్స్ గా గెలిచిన ఘనత కూడా అతనిదే అని కొనియాడారు, ఈ కార్యక్రమంలో డా, రాహుల్ గారు,సుధాకర్ రెడ్డి,కృష్ణ, రఘు, మోత్కుపల్లి ప్రవీణ్,ఆంజనేయులు,కిష్టయ్యఅరుణ్ నాయక్,వినోద్ నాయక్,వెంకటేశ్,రవి,సురేష్,చంద్రాస్, సంజీవ,సంపత్ పాల్గొన్నారు



## శిల్పారామం లో కూచిపూడి నృత్యాలు...

మాదాపూర్ వార్త మిర్రర్ : మాదాపూర్ లో నీ శిల్పారామం లో మూడు రోజుల గురు పౌర్ణిమ ఉత్సవాల సందర్బంగా శనివారం గాయత్రీ స్కూల్ అఫ్ కూచిపూడి డాన్స్ , సంచలన స్కూల్ అఫ్ డాన్స్ మరియు సమ్మోహన ఆర్ట్స్ అకాడమీ శిష్య ప్రశిష్యులు ప్రముఖ నాట్య గురువులు శ్రీమతి పద్మకళ్యాణ్ కి ఆచార్య అభివందనం కార్యక్రమాన్ని సమర్పించారు. శృంగార లహరి కీర్తన, మధుర మధుర , బాల కనకమయి, గణేశా పంచరత్న, దశావతరం , అష్టపది, మూషిక వాహన, వినరో భాగ్యము, మండూక శాబ్దం , హిందోళ తిల్లాన అంశాలను డాక్టర్ జ్యోతి శేఖర్, డాక్టర్ కిరణ్మయి బోనాల , సంచలన, సమ్మోహన, మైథిలి, లహరి, ఉమామహేశ్వరి, రశ్మిత, జానకి, తన్మయి, గాయత్రీ, వైష్ణవి, హేమలత, లక్ష్మి ప్రియా మొదలైన శిష్య ప్రశిష్యులు శ్రీమతి పద్మకళ్యాణ్ కి గురు సత్కారం చేశారు.



## వన మహొత్సవంలో మొక్కలు నాటి సంరక్షించాలి..

### కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్...

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : పర్యావరణ పరిరక్షణకు ప్రతీఒక్కరు కృషి చేయాలని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ వన మహొత్సవంలో భాగంగా శేరిలింగంపల్లి డివిజన్ లోని శిల్పా గార్డెన్స్ లో శేరిలింగంపల్లి సర్కిల్ డిప్యూటీ కమీషనర్ ప్రశాంతి తో, చందానగర్ సర్కిల్ డిప్యూటీ కమీషనర్ శషిరేఖ తో, యూబీడి అధికారులతో, స్థానిక అసోసియేషన్ సభ్యులతో కలిసి కార్పొరేటర్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి శిల్పా గార్డెన్స్ లోని గౌతమ్ మోడల్ స్కూల్ విద్యార్థులు పాల్గొని ప్లకార్డులతో ర్యాలీ చేపట్టారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ.. మొక్కలతోనే మానవ మనుగడ సాధ్యమవుతుందని, చెట్ల యొక్క ఆవశ్యకతను తెలియజేస్తూ ప్రతిఒక్కరు మొక్కలు నాటి వాటిని పెంచేలా ప్రోత్సహిస్తూ ఈ వనమహొత్సవాన్ని చేపడుతున్నామని అన్నారు. విద్యార్థులు ఇష్టపడి చదువుతూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ బయో డైవరసిటీ డిపార్ట్మెంట్ డిప్యూటీ డైరెక్టర్ అమృత, మేనేజర్ యూసుఫ్, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, యూబీడి సూపెర్వైసోర్ గోపాల్, శిల్పా గార్డెన్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ హరి కుమార్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ గోపాల్, ట్రెజరర్ గణేష్, జాయింట్ సెక్రటరీ సురేంద్ర, మెంబర్స్ రామ్ కిషోర్, సురేష్, యూ.ర్ రావు, స్థానిక కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తి పారవశ్యంగా ప్రగతిలో బోనాల జాతర

### -గోరింటాకు వేడుకలతో కలకలలాడిన ప్రాంగణం



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జులై 11: తెలంగాణ రాష్ట్రం బోనాలకు ప్రతీక అని, ఈ పండుగకు చాలా విశిష్టత ఉన్నదని ప్రగతి విద్యాసంస్థ అధినేత బాలె శేఖర్ అన్నారు. జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో ఆషాడమాసం సందర్భంగా అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించినటువంటి ప్రగతి బోనాల జాతర కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయుడు శేఖర్ జ్యోతి ప్రజ్వలన చేసి, అమ్మవారి చిత్రపటానికి పూల మాల వేసి ఉత్సవాలను రెట్టింపు ఉత్సాహంతో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు బోనాల పండగ అత్యంత ప్రీతికరమైనదని, తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో తరాల నుండి అవలంబిస్తున్న ఈ ఘనమైనటువంటి సాంప్రదాయం ఎటువంటి లోటులేకుండా కొనసాగించడం చాలా శుభపరిణామమని తెలుపుతూ, మహిళలకు అత్యంత ఆరాధ్యమైన పండుగ బోనాల పండుగ అని, బోనాలను ఎత్తుకోవడం ద్వారా కుటుంబాల లో ఆయురారోగ్యాలతో పాటు శుభఫలాలు సిద్ధిస్తాయని ఒక ప్రగాఢ విశ్వాసమని తెలిపారు. ఈ వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి బోనాల నృత్యాలు ఆకట్టుకున్నాయి. సుమారు 300 మంది విద్యార్థినిలు సంప్రదాయబద్ధమైన దుస్తుల్లో విచ్చేసి, బోనాలను ఎత్తుకొని పండుగ వాతావరణాన్ని సృష్టించారు. ప్రత్యేకంగా పోతురాజుల వేశాధారణ, శివసత్తుల విన్యాసాలు, పెద్దపులుల వేషధారణలో విచ్చేసిన చిన్నారులు చేసిన విన్యాసాలు చాలా అబ్బురపరచాయి. అనంతరం ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని గోరింటాకు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బాలె జయశ్రీ శేఖర్, అకాడమిక్ డైరెక్టర్ నిఖిల్ కుమార్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# సిపిఐ జిల్లా 23వ మహాసభలను జయప్రదం చేయండి

### పల్లా నర్సింహా రెడ్డి సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు



దేవరకొండ జూలై 11 వార్త మిర్రర్ :భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ )నల్లగొండ జిల్లా 23వ మహాసభ కామ్రేడ్ మందాడి నర్సింహ్మారెడ్డి ప్రాంగణం సాయిరమ్య ఫంక్షన్ హాల్ ముదిగొండ రోడ్డు దేవరకొండ లో ఈనెల 15న జరిగే మహాసభ ను జయప్రదం చేయండి అని శుక్రవారం నాడు జరిగిన దేవరకొండ, చందంపేట, కొండమల్లేపల్లి, పి. ఏ పల్లి, నేరేడుగొమ్ము, గుడిపల్లి మండలాల మండల కౌన్సిల్ సమావేశం లో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) 1925 డిసెంబర్ 26వ తేదీన భారతదేశంలో ఆవిర్భవించి, ఈ సంవత్సరం 100 సంవత్సరంలో ప్రవేశించి శత జయంతి ఉత్సవాలను జరుపుకుంటుంది. దేశ స్వాతంత్ర పోరాటంలోనూ, బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా సాగించిన పోరాటంలో అనేక నిర్బంధాలు, పార్టీ నిషేధాన్ని ఎదుర్కొంది. నాటి నుండి నేటి వరకు ప్రజా సమస్యల పరిష్కారము కోసం దేశ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం నిరంతరం రాజీలేని సమరశీల పోరాటాలు నిర్వహిస్తుంది. ఆనాడు దేశ స్వాతంత్రం కోసం బ్రిటిష్ పాలన నుండి దేశానికి విముక్తి కోసం సమరశీల పోరాటాలు నిర్వహించి దేశానికి స్వాతంత్రం సాధించడంలో అగ్రభాగాన నిలిచింది సిపిఐ. స్వాతంత్ర్య అనంతరం భూసంస్కరణ అమలు కోసం దేశవ్యాపితంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహించింది. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా రజాకార్లకు, జాగీర్దార్లకు, దొరల, భూస్వామ్య దోపిడీ, ఫ్యూడల్ వ్యవస్థకు వ్యతిరేకంగా సాయుధ రైతాంగ పోరాటం ద్వారా దున్నే వానికే భూమి కావాలని ఉద్యమించి లక్షలాది ఎకరాల భూమిని నిరుపేదలకు పంచిన చరిత్ర సిపిఐది. ఈ పోరాటంలో 4500 మందికి పైగా కమ్యూనిస్టు కార్యకర్తలు, నాయకులు రక్త తర్పణతో ఆత్మబలిదానమయ్యారని. స్వాతంత్ర్యానంతరం సామ్రాజ్యవాద, పెట్టబడిదారీ, భూస్వామ్యవ్యవస్థకు వ్యతిరేకంగా కార్మిక కర్షకుల ప్రయోజనాల కోసం అలుపెరగని పోరాటాలు నిర్వహిస్తుందని .నేడు కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం గత 11 సంవత్సరాలుగా రాజ్యాంగం కల్పించిన రాష్ట్ర, కేంద్ర సంబంధాలకు నెలవుగావున్న సమాఖ్య వ్యవస్థ విచ్ఛిన్నానికి మోడీ ప్రభుత్వం పూనుకున్నది. రాష్ట్ర జాబితాలోని అధికారాలైన విద్య, విద్యుత్తు, వ్యవసాయంలాంటి అన్ని అంశాలను కేంద్రం లాగేసుకోవడంతోపాటు జీఎస్టీ లాంటి కేంద్రీకృత పన్ను విధానం ద్వారా రాష్ట్రాలను ఆర్థికంగా కూడా బలహీనపరుస్తుంది. ఎన్నికల కమిషను, సిబిఐను, ఈడీలను, జ్యూడిషియరీ, ఐటి, జాతీయ దర్యాప్తు సంస్థలను యదేచ్ఛగా విచ్చలవిడిగా ఉపయోగిస్తూ ఏనాడు లేనివిధంగా సమాఖ్య వ్యవస్థను ధ్వంసం చేస్తున్నది. ప్రభుత్వ రంగ సంస్థలను పూర్తిగా ప్రవేటుపరం చేస్తూ ప్రభుత్వ ఆస్తులను అదానీ, అంబానీ ఇలాంటి కార్పొరేట్ కంపెనీలకు ధారాధత్తం చేస్తున్నారు. రాజ్యాంగంలో పొందుపరిచిన సార్వభౌమత్వ విధ్వంసానికి మోడీ ప్రభుత్వం పాల్పడుతున్నది. దేశంలో లాభాలతో నడిచే బ్యాంకులు, ఇన్సూరెన్స్ కంపెనీలు, ఉక్కు, బొగ్గు, రైల్వే, విమానయానం, ఆయిల్ కంపెనీలు, ఆఖరికు రక్షణ రంగంతో సహా ఒకటి ఏమిటి అన్ని రంగాలను ప్రైవేటీకరణ చేసేలా చట్టాలు చేయబడ్డాయి. ఆత్మనిర్భర్ పేరు వల్లెవేస్తూ కార్పొరేట్ సంస్థలకు దేశాన్ని అమ్మివేస్తూ కార్పొరేట్లపై ఆధారపడి సార్వభౌమత్వాన్ని కోల్పోయేవిధంగా మోడీ ప్రభుత్వం పూనుకున్నది. రాజకీయ అధికారాన్ని సుస్థిరం చేసుకోవడం కోసం మతోన్మాద రాజకీయాలు రెచ్చగొడుతూ దేశంలో ప్రజల మధ్యన విభజన తీసుకొస్తూ ఎన్నికలలో లబ్ధిపొందుతున్నారు. నిత్యవసర సరుకులు ధరలను అదుపు చేయకుండా పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలు పెంచి సామాన్య ప్రజలపై మోయలేని భారం వేస్తున్నారు. పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి 4 లేబర్ కోట్లుగా తీసుకురావడం జరిగింది. మూడు వ్యవసాయ చట్టాలను, విద్యుత్తు చట్టాన్ని వెనుకకు తీసుకుంటున్నట్టు ప్రకటించి యాదేచ్ఛగా అమలు చేస్తున్నారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడం కోసం బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా, కార్మిక, రైతంగ వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాల్సిన అవసరం ఉన్నది. ఆదివాసుల హక్కుల కోసం పోరాడుతున్న ఉద్యమకారులపై ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టని ముద్రవేస్తూ ఆదివాసీలను ఎన్ కౌంటర్ చేసి కాల్చిచంపుతూ జీవించే హక్కును హరించి వేస్తున్నారు.బిజెపియేతర ప్రభుత్వాలున్న రాష్ట్రాలకు అందించాలసిన అభివృద్ధి నిధులు ప్రాజెక్టు, పరిశ్రమలకు అనుమతులు ఇవ్వడంలో తీవ్ర అసమానతలు చూపెడుతున్నారు. కేంద్రంలోని ప్రజా వ్యతిరేక పాలన చేస్తున్న బిజెపిని, మోడీ పాలనను తొలగించి దేశాన్ని రక్షించుకోవడానికి దేశ ప్రజాస్వామ్య లౌకిక శక్తులు ఐక్యము కావలసిన అవసరం ఉన్నది.రాష్ట్రలో అధికారంలోనికి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో అనేక వాగ్దానాలు చేసింది. నల్లగొండ జిల్లాకు శాశ్వత కరువు నివారణలో భాగంగా చేపట్టిన ఎస్ఎల్బిసి సొరంగ నిర్మాణం, డిండి ఎత్తిపోతల పథకం, బివెల్లంల ఎత్తిపోతలు, పిల్లాయిపల్లి – ధర్మారెడ్డి ఫీడర్ ఛానల్స్, మైనర్ ఇరిగేషన్ పథకాలకు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నిధులు కేటాయించకుండా పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. వీటిని ప్రస్తుత ప్రభుత్వం త్వరగా పూర్తి చేయుటకు అధిక నిధులు కేటాయించి పనులు వెంటనే పూర్తి చేయాలి. జిల్లాలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్తు పోరాట కార్యక్రమాన్ని ఈ మహాసభలో రూపొందించుకోవడం జరుగుతుందని అయన అన్నారు.ఈ సమావేశంలో మండల కార్యదర్శులు దేప సుదర్శన్ రెడ్డి ,ఉప్పునుంతల వెంకటయ్య,గుమ్మకొండ వెంకటేశ్వర్ రెడ్డి, బొమ్మ అచ్చయ్య, కుంభం జయరాములు,మండల దేవరకొండ సహాయ కార్యదర్శి నూనె రామస్వామి, పట్టణ కార్యదర్శి వలమల్ల ఆంజనేయులు, మండల కార్యవర్గ సభ్యులు కౌన్సిల్ సభ్యులు పల్లా రంగారెడ్డి,జూలూరి వెంకట్రాములు, గంగిడి రాంరెడ్డి,యసాని పాండురంగారెడ్డి, లింగంపల్లి అనిత,మొగిల్లా వెంగలయ్య, కిన్నెర యాదయ్య,కాటం గోవర్ధన్, ఎండి మైనొద్దీన్, జూలూరి జ్యోతిబస్,కూరాకుల రమేష్,వి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



## డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

### సైనిక గ్రూప్ జగిత్యాల ఇంఛార్జీ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జులై 11

సైనిక గ్రూప్ ఫౌండర్స్ ఆదేశాల మేరకు ప్రతి జిల్లాల్లో నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం రోజున జగిత్యాల జిల్లా రాయికల్ పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ సుధీర్ రావు చేతుల మీదుగా సైనిక గ్రూప్ డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం అనే పోస్టర్ ను ఆవిష్కరణ చేశారు. త్వరలో జగిత్యాల జిల్లా రాయికల్ మండల ప్రభుత్వ జూనియర్ కాలేజీలో గంజాయి, మత్తు పదార్థాల పైన బెట్టింగ్ యాప్స్ పైన విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహిస్తునట్లు జగిత్యాల జిల్లా ఇంచార్జ్ పంచతి బాలరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీటీసీ దొంతి నాగరాజు, పంచతి నరేష్, మహమ్మద్ అస్లాం, కొడిమ్యాల శేఖర్, తోట హరీష్, పంచతి రాజేందర్, పంచతి రాజశేఖరులు పాల్గొన్నారు.



## మహిళల ఆర్థిక అభివృద్ధి మెరుగుకై కళాకారులచే అవగాహన

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జులై 11 : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వంద రోజులు కార్యక్రమంలో భాగంగా మెప్మా ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో శుక్రవారం రోజున కళాకారులచే ఆటపాట కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. మహిళల యొక్క ఆర్థిక అభివృద్ధి ఏ విధంగా మెరుగుపరుచుకోవాలని కళాకారులచే అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో కమీషనర్ టీ. మనోహర్, మేనేజర్ డి. వెంకటి, మెప్మా టీఎంసీ శరణ్య, సీనియర్ అసిస్టెంట్ టీ. హరీష్, ఆర్పీ లు, సంఘ సభ్యులు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఇటిక్యాల యువతి బిట్ల జ్యోతి కి డాక్టరేట్

వార్త మిర్రర్ రాయికల్ రాయికల్ ప్రతినిధి జులై 11జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామానికి చెందిన బిట్ల జ్యోతి చేసిన పరిశోధనలకు గాను ఉస్మానియా విశ్వ విద్యాలయం డాక్టరేట్ ప్రధానం చేసింది."దళిత్ మూమెంట్ ఇన్ తెలంగాణ అన్ ఇంపాక్ట్ స్టడీ ఆన్ ఎర్ స్ట్ వైల్ కరీంనగర్ డిస్ట్రిక్ట్" అనే అంశంపై రాజనీతి శాస్త్ర విభాగ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. చలమల్ల వెంకటేశ్వర్లు, ఆర్ట్స్ కళాశాల పర్యవేక్షణలో చేసిన విశిష్ట పరిశోధనకు గాను డాక్టరేట్ డిగ్రీని అందచేసినట్లు వివరించారు. పరిశోధన సమయంలో పలు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పరిశోధన పత్రాలు, ప్రచురించారు. ప్రస్తుతం ఈమె మంచిర్యాల లోని సాంఘిక సంక్షేమ మహిళ గురుకుల డిగ్రీ కళాశాలలో రాజనీతి శాస్త్ర విభాగంలో అధ్యాపకురాలిగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ తన పర్యవేక్షకులు మరియు కుటుంబ సభ్యుల సహకారం తోనే డాక్టరేట్ సాధించానని, వారికి నా యొక్క హృదయ పూర్వక కృతజ్ఞతలు అని తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామ పెద్దలు, తదితరులు అభినందించారు. అలాగే డ్రీమ్స్ యూత్ సభ్యులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.



## కొత్తపేట హైస్కూల్ లో ఘనంగా గురుపూజ ఉత్సవం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జులై 11 : జై గురుదేవ్ జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కొత్తపేట గ్రామంలోని హైస్కూల్ యందు గురుపూజ ఉత్సవం సందర్భంగా ఉపాధ్యాయులను గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ బత్తిని రాజేశం మరియు సందనవేణి గంగాధర్, కోటి రాధాకృష్ణ కలిసి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించడం జరిగింది. అలాగే ఎస్ఎస్సి ఫలితాలలో మంచి మార్కులు సాధించి త్రిబుల్ ఐటీ లో సీటు సాధించిన గోనె మణికుమార్ అలాగే ఎనిమిదో తరగతి లో ఎన్ఎంఎంఎస్ స్కాలర్షిప్ కు సెలెక్ట్ అయిన కేతవేణి సాయి వర్ధన్ ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్ తో పాటు సహచర ఉపాధ్యాయ బృందం మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



## శ్రీ గ్రీన్ వుడ్ లో ఘనంగా బోనాల పండుగ

వార్త మిర్రర్ రాయికల్ జూలై 11జగిత్యాల జిల్లా రాయికల్ మండల కేంద్రంలోని శ్రీ గ్రీను వుడ్ పాఠశాలలో అంగరంగ వైభవంగా బోనాల పండుగ నిర్వహించుకున్నారు. పిల్లలు పోతరాజుల విన్యాసాలతో ఆకట్టుకున్నారు. తెలంగాణ బోనాల సాంస్కృతిక పాటలతో నృత్యాలతో పిల్లలు అలరించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మిట్టపల్లి మహేష్ రెడ్డి మాట్లాడుతూ సాధారణంగా జూలై/ఆగస్టులో వచ్చే ఆషాడ మాసం సమయంలో జరుపుకుంటారు. పండుగ మొదటి మరియు చివరి రోజున ఎల్లమ్మ దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఈ పండుగను దేవతకు కృతజ్ఞత తెలిపే ఒక రూపంగా భావిస్తారు. బోనం అంటే తెలుగులో భోజనం అని అర్థం, ఇది అమ్మవారికి నైవేద్యం. ఇంట్లోని మహిళలు కొత్త మట్టి లేదా ఇత్తడి కుండలో పాలు, బెల్లం కలిపి వండిన బియ్యాన్ని వండుతారు, దీనిని వేప ఆకులు, పసుపు మరియు సింధూరంతో అలంకరిస్తారు. మహిళలు ఈ కుండలను తలపై మోసుకుని దేవాలయాలలో అమ్మ దేవతకు గాజులు మరియు చీరతో సహా బోనం నైవేద్యం పెడతారు. బోనాలు అంటే కాళిని మైసమ్మ, పోచమ్మ, ఎల్లమ్మ, డొక్కలమ్మ, పెదమ్మ, పోలేరమ్మ, అంకాలమ్మ, మారెమ్మ, నూకలమ్మ మొదలైన వివిధ రూపాల్లో పూజించడం అని వివరించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ మహేష్ రెడ్డి, డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్స్ యజ్ఞశ్రీ, అనిత హెడ్మాస్టర్ రాజేష్ ఉపాధ్యాయులు పిల్లలు పాల్గొన్నారు.

## కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి రావాలని ప్రత్యేక పూజలు చేసిన అబ్బాస్

ప్రత్యేక ప్రతినిధి జూలై 11:( వార్త మిర్రర్) గట్టుప్పల మండల కేంద్రంలో హజరత్ అబ్బాస్ దర్గా దగ్గర గట్టుప్పల మండలం మాజీ సేవాదళ్ అధ్యక్షుడు మొహమ్మద్ అబ్బాస్ మునుగోడు ముద్దుబిడ్డ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మంత్రి పదవి రావాలని ప్రత్యేక పూజలు చేసి ప్రార్థన చేసి మంత్రి పదవి వస్తే మునుగోడు నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని మునుగోడు నియోజకవర్గం ప్రజల కల నెరవేరుతుందని మహమ్మద్ అబ్బాస్ ఒక ప్రకటనలో తెలిపారు





## ఆర్ ఓ వాటర్ ప్లాంట్ ప్రారంభించిన మాజీ సర్పంచ్ శ్రీను నాయక్:

దేవరకొండ జూలై 11 వార్త మిర్రర్ : దేవరకొండ మండలం మర్రిచెట్టుతండా గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్ఓ వాటర్ ప్లాంట్లను ప్రారంభించిన మర్రిచెట్టు తండా మాజీ సర్పంచ్ నేనావత్ శ్రీను నాయక్ వారు మాట్లాడుతూ గ్రామంలో ఫిల్టర్ వాటర్ తాగుటకు దేవరకొండ దూర ప్రాంతం నుంచి ఆటోలో తీసుకొచ్చి గ్రామంలో సప్లై చేయడానికి చాలా ఇబ్బందికరంగా ఉంటుంది కావున మన మర్రిచెట్టు గ్రామంలోనే సీతారాం అనే యువకుడు వినూత్నంగా ఆలోచన చేసి గ్రామంలోనే వాటర్ ప్లాంట్ ను పెట్టడం చాలా అభినందనీయం అని తద్వారా గ్రామంలో అందరికీ మంచినీటి సమస్య తీరుతుందని వారు అన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కీర్తి, ఫీల్డ్ అసిస్టెంట్ సక్య నాయక్, గ్రామస్తులు హన్మంతు జాను నాయక్, రాజు, జగన్, వాటర్ ప్లాంట్ నిర్వాహకులు సీతారాం,తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



## ప్రతాప్ నగర్ లో ఇందిరమ్మ ఇళ్ల కు భూమి పూజ

### యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జరుపుల లక్ష్మి-తిరుపతి

దేవరకొండ జూలై 11 వార్త మిర్రర్ :దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ ఆదేశానసారం యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ సర్పంచ్ జరుపుల లక్ష్మి-తిరుపతి ప్రతాప్ నగర్ గ్రామపంచాయతీ నందు ఇందిరమ్మ ఇండ్లు లబ్దిదారులకు మంజూరు పత్రంతో పాటు ఇల్లు నిర్మాణంకై భూమి పూజ చేయడం జరిగింది.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నిరుపేదలకు అండగా ఉంటది.3 లక్షల నూతన రేషన్ కార్డులు మంజురు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వంనీదే.రైతు భరోసాతో రైతు సంక్షేమం చేపట్టిన ప్రభుత్వం ప్రజా పాలనా ప్రభుత్వం.దేవరకొండ నియోజకవర్గం వర్గం అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్న ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ కి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో డిండి మండలం సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ గణేష్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మధుసూదన్ రెడ్డి, లాలు, రంగయ్య,చెన్నయ్య, మాగాణి అర్జునయ్య,యువ నాయకుడు బాలకృష్ణ,లోక్య,కృష్ణ శ్రీను,తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఘనంగా జర్పుల రాధాకృష్ణ వర్ధంతి వేడుకలు

కల్వకుర్తి జూలై 11 వార్త మిర్రర్ ప్రతినిధి:- కడ్తాల్ మండల కేంద్రంలో జర్పుల రాధాకృష్ణ ఐదవ వర్ధంతిని వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాధాకృష్ణ వర్ధంతి సందర్భంగా ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారు. ట్రస్ట్ వ్యవస్థాపకుడు జర్పుల దశరథ్ నాయక్ మాట్లాడుతూ తన కుమారుడిని ట్రస్ట్ సేవల రూపంలో ప్రజల గుండెల్లో చూసుకుంటున్నానని తెలిపారు. ప్రత్యేకంగా బడుగు, బలహీన వర్గాల కోసం ట్రస్ట్ నిబద్ధతతో పనిచేస్తోందని తెలిపారు. ప్రజల మొహాల్లో ఆనందాన్ని చూస్తే తన కొడుకు బతికే ఉన్నాడని అనిపిస్తుందని తెలిపారు. తన కుమారుని పేరు మీద అనేకమంది బడుగు బలహీన వర్గాలకు సహాయం చేస్తుంటే ఇది తనకు గర్వకారణం,అని పేర్కొన్నారు.తన కుమారుడి ఐదో వర్ధంతి సందర్భంగా శుక్రవారం నాడు మండల కేంద్రంలో ఇటీవల మరణించిన 137 మృతుల కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి 5000 రూపాయలు చొప్పున 6 లక్షల 85000 ఆర్థిక సాయం అందించారు.పేద మైనారిటీ విద్యార్థుల విద్యాభివృద్ధికి పెద్దపీట వేస్తోందని తెలిపారు. కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన పాషా హసీనా దంపతుల కుమారుడి చదువుల కోసం రూ.2,75,000 ఖర్చుతో పదో తరగతి వరకు విద్యను ట్రస్టు ద్వారా ఉచితంగా అందిస్తున్నామన్నారు. ఇటీవల ఆలయ అభివృద్ధికి దృష్టి సారించిన ట్రస్ట్, గానుగమర్ల తండ గ్రామపంచాయతీ పరిధిలోని కానుగుబాయి తండాలో తుల్జా భవాని ఆలయ నిర్మాణానికి రూ.51,000 విరాళంగా అందించగా, ముదివెన్, రానుంతల గ్రామాల్లో పెద్దమ్మ, తుల్జా భవాని ఆలయానికి చెరో రూ.25,000 25 వేల చొప్పున 50,000 వేల రూపాయల విరాళాన్ని అందజేశారు.ప్రజల సంక్షేమం కోసం పని చేస్తున్న ఈ ట్రస్ట్ సేవలు




ప్రశంసనీయమని మాజీ ఎమ్మెల్యేలు జైపాల్ యాదవ్, అంజయ్య యాదవ్ లు అభిప్రాయపడ్డారు.మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అంజయ్య యాదవ్ ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి కల్వకుర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఈటా గణేష్ మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ గోవర్ధన్ మాజీ మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి విజయ్ కుమార్ జెడ్పిటిసి విజిత రెడ్డి అనురాధ ప త్య సర్పంచులు యాదయ్య నరసింహ రవీందర్ రెడ్డి పూజ దేవా సులోచన సాయిలు మాజీ ఎంపిటిసిలు ప్రియా రమేష్ రంగయ్య యాదయ్య లాలయ్య గోపాల్ నాయక్ డైరెక్టర్ సేవియా నాయక్ మాజీ డైరెక్టర్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# ప్రజల జీవితాల్లో వెలుగు నింపడమే ఐక్యత ఫౌండేషన్ లక్ష్యం

### ::: సింగిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

కల్వకుర్తి జూలై 11 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి పరిసర ప్రజలకోసం ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో శంకర నేత్రాలయ చెన్నై వారిచేకల్వకుర్తి సికెఆర్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిభిరంలో శుక్రవారం నాటికి కంటి పరీక్షల సేవలు ముగియనుండటంతో సుమారుగా 1200 మందికి పైగా ఉచిత కంటి శిబిరానికి హాజరయ్యారు.సుంకిరెడ్డి మాట్లాడుతూ నిరుపేదలకు ఉచిత కంటి వైద్య సేవలు అందించి,వారికి కంటి సమస్యలకు తగిన పరిష్కారం అందిందంతో పాటు కంటి సర్జరీలతో కంటి చూపును అందించాలనేమా ప్రయత్నంలో బాగంగా ఏర్పాటు చేసిన కల్వకుర్తి కంటి వైద్య శిబిరానికి వస్తున్న స్పందనసంతోషకరమని,కంటి పరీక్షలకు చివరిరోజు కావడంతో నియోజకవర్గ మరియు పరిసరప్రాంత ప్రజలు పెద్ద ఎత్తున ఉచిత కంటి వైద్య శిబిరానికి హాజరయ్యారని,800 మందికి కంటి పరీక్షలు నిర్వహించామని,వీరిలో 550 మందికి పైగా ఉచితంగా కంటి అద్దాల పంపిణి చేశామని,ఈ ఏడు రోజుల ఐ క్యాంప్ కి 6000 మందికి పైగా హాజరవ్వగా,వారిలో 4500 మందికి కంటి సమస్యలు గల వారికి పరీక్షలు చేసి,2800 మందికి పైగా ఉచిత అద్దాలు పంపిణీ చేశామని,కంటి శుక్లాల సర్జరీకి ఎంపిక అయిన 170 మందికి , 110 మందికి విజయవంతంగా ఆపరేషన్లు పూర్తి చేశామని,కంటి ఆపరేషన్ల



ప్రక్రియ సోమవారం వరకు పొడిగించడం జరిగిందని,ఇంత పెద్ద ఎత్తున మా క్యాంప్ సేవలను ఉపయోగించుకున్న ప్రజానికానికి ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ సభ్యులు శ్రీరాములు,నరేందర్ గౌడ్, యూసుఫ్ బాబా,గణేష్, రఘు,యాదయ్య,శ్రీపతి,శేఖర్,రాఘవేందర్,శ్రీను, నాగిళ్ల శివ, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆషాడ మాసం గోరింటాకు వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి .... జూలై 11 ... మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహిళా అధ్యక్షురాలు జమాల్పూర్ సునీత బాలరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆషాడ మాసం గోరింటాకు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని, మహిళలు అందరినీ ఆప్యాయతతో పలకరించారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన మహిళలు పాటలతో సందడి చేస్తూ కార్యక్రమాన్ని సంతోషంగా జరిపారు. జానపద గీతాలు, ఆటపాటల మధ్య గోరింటాకు వేడుకలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గోరింటాకు వేయడం అనేది స్నేహానికి, ప్రేమకు, శుభానికి ప్రతీక. ఈ సాంప్రదాయం మన సంస్కృతి గొప్పతనాన్ని ప్రతిబింబిస్తుంది. ఆషాడ మాసం గోరింటాకు వేడుకలు ప్రతి ఒక్కరి కుటుంబానికి ఆనందం, ఆయుష్షు, ఆరోగ్యం తీసుకురావాలి అంటూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకలకు పెద్ద సంఖ్యలో మహిళలు హాజరై, ఆనందంగా గడిపారు. కార్యక్రమం అంతటా హర్షాతిరేకాలు ఉత్సాహంతో జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మహిళా అధ్యక్షురాలు సునీత బాలరాజ్, సిద్దాల లావణ్య బీరప్ప, లలిత జగన్, విజయలక్ష్మి, భీమిడి స్వప్న జంగారెడ్డి, బోయపల్లి దీపికా శేఖర్ రెడ్డి, గుర్రం ప్రసన్న వెంకటరెడ్డి, జనగా భారతమ్మ కొమురయ్య యాదవ్,



ఇందిరా దేవేందర్, సుర్వి లత, నిర్మల, గాయత్రి, ఊర్మిళా రెడ్డి, సునీత రెడ్డి, స్వప్న రెడ్డి, శారద, మచ్చ రోహిణి రమేష్, మాజీ కార్పొరేటర్లు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కోఆప్షన్ సభ్యులు, మాజీ సర్పంచులు, మరియు తదితర సోదరిమణులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ కులాలకు 42% రిజర్వేషన్ కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రికి ధన్యవాదాలు

### ఐఎన్టీయూసీ యాదాద్రి భువనగిరి జిల్లా సహాయ కార్యదర్శి రాచకొండ లింగస్వామి



సంస్థాన్ నారాయణపురం 11 జులై:( వార్త మిర్రర్) క్యాబినెట్ మీటింగ్ లో భాగంగా బీసీ లకు ప్రత్యేక గుర్తింపును ఇస్తూ, క్యాబినెట్ సమావేశంలో 42% రిజర్వేషన్ ను కల్పిస్తూ బిల్లును ఆమోదించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మరియు క్యాబినెట్ మినిస్టర్స్ అందరికీ కృతజ్ఞతలు,ధన్యవాదాలు తెలియ చేసిన ఐఎన్టీయూసీ యాదాద్రి భువనగిరి జిల్లా సహాయకార్యదర్శి రాచకొండ లింగస్వామి. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ, బీసీలకు ఇలాంటిగొప్ప అవకాశాలు ఇచ్చినందుకు గానూ, ఖచ్చితంగా చిత్తశుద్ధితో పనిచేస్తూ,ఎల్లవేళలా పార్టీకి మా వంతు కృషి చేస్తామని,మాకు ఇచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ సమాజ శ్రేయస్సుకు మావంతు సహాయసహకారాలు అందజేస్తూ మా బీసీ కులాల ప్రజానీకం తరపున ప్రత్యేక ధన్యవాదాలు అని అన్నారు.



## సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన..చిగిరింత పారిజాత నరసింహారెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి .... జూలై 11 ... మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ నాదర్ గుల్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిన్న కేబినెట్ లో తీసుకున్న ప్రతిష్టాత్మక నిర్ణయం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు 42 శాతం కేటాయించిన నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం మార్కెట్ కమిటి డైరెక్టర్ బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, బండారి మనోహర్, నాయకులు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుభాన్ యాదవ్, మర్రి హన్మంత్ రెడ్డి, పుట్టగల్ల జగన్, కందడి శ్రీరామ్ రెడ్డి, బంగారి అశోక్, వెంకటేష్ యాదవ్, వెంకటేష్ గౌడ్, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.



## పాత గోడలకు కొత్త సున్నాలు ప్రారంభోత్సవాలకే పరిమితమా

### బిఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షుడు దారమోని గణేష్

కల్వకుర్తి జూలై 11 వార్త మిర్రర్ ప్రతినిధి:- బిఆర్ఎస్ ప్రభుత్వంలో కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 2023 లోనే అప్పటి మంత్రి, ప్రస్తుత మాజీ మంత్రి హరీష్ రావు చేతుల మీదుగా భూమి పూజ,శంకుస్థాపన చేసిన కల్వకుర్తి 100 పడకల ఆసుపత్రి మళ్లీ శుక్రవారం నాడు రెండవ సారి శంకుస్థాపన చేయడం విడ్డూరంగా ఉందని,ప్రజలు పాత గోడలకు కొత్త సున్నాలంటూ కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలు గుసగుసలాడుతున్నారని గణేష్ అన్నారు.2023 సంవత్సరంలోనే 17.5 లక్షలతో అనుమతులు కూడా లభించాయని కల్వకుర్తి లోని డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పక్కన ఉన్న 99 సర్వేలో ఆసుపత్రి నిర్మాణం కోసం 366 జీవో కూడా విడుదల చేశారని గుర్తుచేశారు.చిత్తశుద్ధి ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు అవుతున్న ఇప్పటివరకు శంకుస్థాపన చేసిన 100 పడకల ఆసుపత్రి పనులు ప్రారంభించకపోగా పైగా మళ్లీ ప్రారంభోత్సవాలు చేయడం ఏంటని ఎద్దేవా చేశారు.కల్వకుర్తి నియోజకవర్గం చుట్టూ మూడు జాతీయ రహదారులున్న ఇప్పటికీ సరైన వసతులతో పెద్ద ఆసుపత్రి లేకపోవడం వల్ల చాలా మంది మృతి చెందుతున్నారు.అత్యవసర పరిస్థితుల్లో రాష్ట్ర రాజధాని హైదరాబాద్ కు రోగులు తీసుకొని వెళ్తున్నారని, వైద్య సేవలు సరిగ్గా అందక చాలా మంది ప్రాణాలు మార్గం మధ్యలోనే పోయాయని మూడు జాతీయ రహదారులున్న 100 పడకల ఆసుపత్రి ఇప్పటికీ పనులు ప్రారంభించకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క చేతగానితనానికి నిదర్శనమని,ఇకనైనా ప్రారంభోత్సవాలు పక్కకు పెట్టి పనులు మొదలు పెట్టాలని దారమోని గణేష్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు రమేష్ గౌడ్, శేఖర్, పెరుమల కృష్ణ, నాగరాజు, శేఖర్, పాల్గొన్నారు.



## బీసీ కులాలకు 42 శాతం

## రిజర్వేషన్లకు ఆమోదించిన రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు

### - రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన.. దేప భాస్కర్ రెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి .... జూలై 11 ... తెలంగాణ ప్రభుత్వం సంచలన నిర్ణయం.. స్థానిక ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లకు ఆమోదించిన సందర్భంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటాలకు పాలాభిషేకం చేసి సంబరాలు నిర్వహించారు శుక్రవారం కిచ్చన్న లక్ష్మారెడ్డి పిలుపు మేరకు నిన్న జరిగిన క్యాబినెట్ సమావేశంలో బీసీ రిజర్వేషన్ల అమలుకు అవసరమైన ఆర్డినెన్స్ తీసుకురావాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ ఈ చారిత్రాత్మక నిర్ణయాన్ని అమలు పరచేందుకు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి తెలంగాణ మంత్రి వర్గానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం లో వారి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టిపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ నందిగామ నరసింహ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్ ఏఎంసి వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య, ఆలయ కమిటీ చైర్మన్, అల్లే కుమార్,మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆవుల యాదయ్య, రాజు నాయక్, మహేశ్వరం నియోజకవర్గం సోషల్ మీడియా అధ్యక్షులు,ఎర్ర చంద్రమోహన్,మహేశ్వరం మండలం సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్ర నవీన్ కుమార్ ,అంధ్యానాయక్ లాజర్, మోహన్ రెడ్డి, రాజు, సుధాకర్ పాల్గొన్నారు



## నిరుపేదల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

### -కాంగ్రెస్ నాయకులు ఎగుడ రాయమల్లు -

మందమర్రి జులై 11: వార్త మిర్రర్ ప్రతినిధి

రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిరుపేదలతో పాటు అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కృషి చేస్తుందని మండల కాంగ్రెస్ నాయకులు ఎగుడ రాయమల్లు అన్నారు. శుక్రవారం మండలంలోని సారంగపల్లి గ్రామానికి చెందిన మహిపాల్,రాజయ్య లకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కును బాదితులకు అందజేసి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యమిస్తుందన్నారు. అంతే కాకుండా నిరుపేదల వైద్య సహాయానికి సహాయ సహకారాలు అందిస్తుందని దీనిలో భాగంగా మండలంలో ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ చికిత్స పొందిన వారికి ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాచకొండ కమల మనోహర్ రావు, మల్లేశ్, మొఖీద్, తాజోద్దీన్, లు పాల్గొన్నారు.




## తడి పొడి చెత్తను మున్సిపల్ వాహనానికి అందించాలి

### -మున్సిపల్ కమిషనర్ వెంకట్రాం రెడ్డి

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జూలై 11

చౌటుప్పల్ పురపాలకు సంఘం 14వ వార్డు కాటమయ్య కాలనీ ఏరియాలో తడి చెత్త పొడి చెత్త హానికరమైన చెత్త ను వేరు చేసి మున్సిపల్ వాహనానికి అందించాలని మున్సిపల్ కమిషనర్ జి వెంకట్రాం రెడ్డి సూచించడం జరిగింది. వార్డులోని ప్రజల యొక్క సమస్యలను డ్రైనేజీ నిర్మాణం సమస్యను, నీటి సమస్యను, పారిశుద్ధ్య సమస్యను చర్చించడం జరిగింది. సంబంధిత అధికారులకు సమస్యలను పరిశీలించాల్సిందిగా ఆదేశించడం, పారిశుద్ధ సమస్యలు, మంచి నీటి సమస్యలు 24 గంటలలో పూర్తి చేయాల్సిందిగా సంబంధిత అధికారులకు ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు మాజీ కౌన్సిలర్ సంద గల్ల విజయ సతీష్, సమ భావన సంఘాల ఆర్ పి, సభ్యులు, సానిటరీ ఇన్స్పెక్టర్ హనుమాన్ ప్రసాద్, వార్డ్ ఆఫీసర్ ధనమ్మ, టీఎంసీ కవిత, ఈ ఈ రేణు కుమార్, బిసి మల్లికార్జున్, పారిశుద్ధ్య సిబ్బంది, కాలనీవాసులు పాల్గొన్నారు.



### ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు ప్రోత్సహ బహుమతి అందజేత..

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జూలై 11 చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని ఐరా గ్లోబల్ పాఠశాలలో 2024- 25 సంవత్సరంలో పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం పాఠశాలలో శుక్రవారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో విద్యార్థులకు ప్రోత్సాహ బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శ్రీకాంత్, పాఠశాల చైర్మన్ అరుణ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్ రెడ్డి లు పాల్గొని మాట్లాడుతూ.. విద్యార్థులు విద్యలో రాణిస్తూ ఉజ్వల భవిష్యత్తును అందుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# నాలాపై అక్రమ నిర్మాణాన్ని వెంటనే తొలగించాలి

### మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం

### కాలనీవాసుడు తూర్పునూరి నరసింహ గౌడ్

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జూలై 11 : చౌటుప్పల్ పట్టణం కేంద్రంలోని వలిగొండ రోడ్డులో నాలా కల్వర్టుపై అక్రమ కట్టడాలను తొలగించాలి, గతంలో యాదాద్రి జిల్లా కలెక్టర్ అనీతా రామచంద్రన్ ఉన్నప్పుడు నాలాపై అక్రమ కట్టడాలు కట్టొద్దని అక్కడ కొందరు గుర్తు తెలియని వ్యక్తులు రెండవ శని, ఆదివారం సెలవు దినాలు కలిసి రావడంతో రాత్రికి రాత్రి అక్రమ కట్టడాలు కడుతుంటే కాలనీవాసుడు తూర్పునూరి నరసింహ గౌడ్ ఇచ్చిన పిర్యాదు మేరకు కలెక్టర్ ఆదేశాలు మున్సిపల్ కమిషనర్ రాందుర్గ రెడ్డి మున్సిపల్ సిబ్బందితో హుటాహుటిన కులగొట్టడం జరిగింది...మళ్లీ గత పది రోజులుగా పిల్లలమర్రి మధుసూదన్ అనే వ్యక్తి అక్రమ నిర్మాణం చేపడుతున్నారు. ఈ కల్వర్టు పై నిర్మాణాలు చేపడితే కల్వర్టు పక్కన ఉన్న రాంనగర్, శాంతినగర్ కాలనీలు మునిగిపోయే ప్రమాదం ఉంది భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మరో హైదరాబాద్ లోని పాత బస్తీ లాగా కాకుండా ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్ పరిధిలో కట్టడాలకు కొత్తగా వచ్చిన ప్రభుత్వం ఎన్ ఓ సి తీసుకోవాలని చెప్పారు. ఈ కట్టడం కట్టే పిల్లలమర్రి మధుసూదన్ అనే వ్యక్తి కేవలం గత ప్రభుత్వంలో అక్రమంగా అనుమతులు తీసుకున్నారు. ఇరిగేషన్ శాఖ నుండి ఎన్ఓసి తీసుకోలేదు, మీరు విచారణ జరిపి నీరుపేదల పక్షాన నిలబడాలని అక్రమ నిర్మాణాన్ని ఆపవేయాలని కోరుతూ రాంనగర్ కాలనీవాసులు



మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తోర్పునూరి నర్సింహ గౌడ్, కడెం వెంకటేష్, కళ్ళెం నాగరాజు గౌడ్, తోర్పునూరీ లింగస్వామి, చెవగొని మహేష్ గౌడ్, చెర్కు లింగస్వామి, మార్గం లింగస్వామి, సందగల్ల నాగరాజు గౌడ్, బండ్ల రామకృష్ణ, మరగోని ప్రవీణ్, మొగుదల రాకేష్, మలిగే మహేష్, ఉదరి రాకేష్, ఉదరి మహేష్, పాలకుర్ల రమేష్ గౌడ్ పాల్గొన్నారు.



## డ్రైనేజ్ సమస్య

## పరిష్కరించాలని కూరెల్లి నాగరాజ్ గౌడ్ వినతి

సికింద్రాబాద్, జూలై 11 ....డ్రైనేజీ సమస్య పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం లాలాపేట్ జలమండలి మేనేజర్ మురళి కి లాలపేట్ కు చెందిన పలువురు వినతి పత్రాన్ని అందజేశారు.వివేకానంద విగ్రహం నుండి లాలాపేట్ లేబర్ అడ్డా మెయిన్ రోడ్ వరకు డ్రైనేజీ నీరు నిరంతరం ప్రవహించడం తో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని మేనేజర్ కు ఫిర్యాదు చేశారు. గత కొంతకాలంగా తరచుగా ఈ ప్రాంతంలో డ్రైనేజీ సమస్య ఎలా ఉంటుందని మేనేజర్ దృష్టికి తీసుకెళ్లారు.త్వరలో వచ్చే బోనాలు పండుగను దృష్టిలో ఉంచుకుని వెంటనే సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని లాలాపేట వాసులు మేనేజర్ ను కోరారు. అందుకు మేనేజర్ మురళి మాట్లాడుతూ సోమవారం నుండి మరమతు పనులను ప్రారంభిస్తామని చెప్పడం జరిగిందని నాగరాజు గౌడ్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానికులుమాడ.శైలేందర్,కురెల్లి.నాగరాజ్ గౌడ్, సుదర్శన్, ప్రశాంత్, శరత్,బాల్‌రాజ్ తదితరులు ఉన్నారు.



## పర్యావరణమే ప్రాణకోటికి మూలాధారం

### -శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏజీఎం టి సతీష్

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జూలై 11పర్యావరణానికి ఆధునిక జీవన విధానం ఆటంకం కాకుండా చూడవలసిన బాధ్యత మనందరిపై ఉన్నదని చిన్న పెద్ద అనే తేడా లేకుండా అందరూ కృషి చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నదని చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏజీఎం టి సతీష్ అన్నారు. చౌటుప్పల్ లోని శ్రీ చైతన్య పాఠశాల ఆవరణలో స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాంలో భాగంగా నిర్వహించిన గ్రీన్ ఇండియా మిషన్ థీమ్ లో ముఖ్యఅతిథిగా ఏజీఎం టి సతీష్ హాజరై విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ పై అవగాహన కల్పించారు. చెట్లు పెంచడం గాలి, నీటి కాలుష్య నివారణ, ప్రకృతి రక్షణ వంటి అంశాలపై విద్యార్థులు చొరవ చూపాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. చిన్ననాటి నుండే విద్యార్థుల్లో ప్రకృతి పట్ల ప్రేమ బాధ్యత ఉండాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి పాఠశాల ఆవరణలో చెట్లు నాటారు. ప్రకృతి రక్షణ మనందరి బాధ్యత అని ఆర్ ఐ వెంకట్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ కోఆర్డినేటర్లు రఘువంశీ, కామేశ్వరి, ప్రీతి, ప్రిన్సిపాల్ శ్వేతా బాన్స్, అకాడమిక్ డీన్ దుర్గాప్రసాద్, ఏవో గోపీచంద్, ప్రైమరీ ఇంచార్జ్ పరమేశ్వరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## బంగారం కన్నా వెరీ చీప్..

## దీన్ని నమ్ముకుంటే మాత్రం లాభాల పంటే..

ద్రవ్యోల్బణం నుంచి సంపదను కాపాడుకోవడానికి, ఆర్థిక అనిశ్చితిని తట్టుకోవడానికి వెండి ఎప్పటినుంచో నమ్మకమైన సాధనం. భౌతిక ఆస్తిగా, పరిమిత లభ్యత కలిగి ఉండటంవల్ల దీని విలువ నిలకడగా ఉంటుంది. చాలామంది మదుపరులు తమ పోర్ట్‌ఫోలియోలను విస్తరించడానికి, కరెన్సీ విలువ తగ్గకుండా చూసుకోవడానికి, ఆర్థిక భద్రత కోసం వెండిని ఆశ్రయిస్తారు. మీరు కొత్తగా పెట్టుబడి పెట్టేవారైనా, అనుభవజ్ఞులైనా.. దీర్ఘకాలిక సంపద సృష్టికి వెండి స్థిరమైన, బహుముఖ అవకాశాలను అందిస్తుంది. నాణేలు, కడ్డీలు లేదా ఆభరణాల రూపంలో వెండిని కొనుగోలు చేయవచ్చు. వెండి నాణేలు విస్తృతంగా లభిస్తాయి, సులభంగా నిల్వ చేయవచ్చు లేదా విక్రయించవచ్చు. వెండి కడ్డీలు వివిధ పరిమాణాల్లో వస్తాయి, గ్రాముకు మెరుగైన విలువను అందిస్తాయి. మీరు చాలా సంవత్సరాలు వెండిని కొని దాచుకోవాలని అనుకుంటే దానిని సురక్షితమైన లాకర్ లేదా బ్యాంకు వాల్ట్‌లో నిల్వ చేయడం మంచిది.సిల్వర్ ఈటీఎఫ్‌లు (ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్)సిల్వర్ ఈటీఎఫ్‌లు అంటే వెండిని భౌతికంగా సొంతం చేసుకోకుండానే పెట్టుబడి పెట్టవచ్చు. ఈ ఫండ్స్ వెండి మార్కెట్ ధరను ట్రాక్ చేస్తాయి. సాధారణ షేర్ల వలె స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో వర్తకం అవుతాయి. భారతదేశంలో, అనేక మ్యూచువల్ ఫండ్ సంస్థలు సిల్వర్ ఈటీఎఫ్‌లను అందిస్తున్నాయి. ఇది చిన్న మొత్తాలతో మదుపరులు పెట్టుబడి పెట్టడాన్ని సులభతరం చేస్తుంది.డిజిటల్ సిల్వర్డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లతో, మీరు ఇప్పుడు ఆన్‌లైన్‌లో చిన్న మొత్తాల్లో (ఒక గ్రాము కూడా) వెండిని కొనవచ్చు. మీ వెండిని విక్రేత సురక్షితంగా నిల్వ చేస్తారు. మీరు తర్వాత విక్రయించడానికి లేదా భౌతిక డెలివరీ అడగడానికి ఎంచుకోవచ్చు. ఇది సౌకర్యవంతంగా ఉంటుంది, కాగిత రహిత పెట్టుబడిని ఇష్టపడేవారికి అనుకూలంగా ఉంటుంది.సిల్వర్ మైనింగ్ స్టాక్స్‌వెండిని తవ్వే కంపెనీలలో పెట్టుబడి పెట్టడం అధిక రాబడిని ఇవ్వగలదు, కానీ అధిక నష్టాలు ఉంటాయి. ఈ స్టాక్స్ వెండి ధరలు మాత్రమే కాకుండా, కంపెనీ పనితీరు, మార్కెట్ పోకడలు, నిర్వహణ సమస్యల వల్ల ప్రభావితమవుతాయి.సిల్వర్ ఫ్యూచర్స్‌అనుభవజ్ఞులైన మదుపరులకు, సిల్వర్ ఫ్యూచర్స్ మరో ఎంపిక. ఇవి నిర్ణీత ధరకు తర్వాత తేదీలో వెండిని కొనడానికి లేదా విక్రయించడానికి ఒప్పందాలు. అయితే, వీటికి లోతైన మార్కెట్ అవగాహన, అధిక స్థాయి నష్టం ఉంటాయి.వెండిలో పెట్టుబడి లాభాలుద్రవ్యోల్బణం నుంచి రక్షణ: కరెన్సీ విలువ తగ్గినప్పుడు వెండి మీ సంపదను రక్షిస్తుంది.ధర అందుబాటు: బంగారం కన్నా వెండి చౌక. ఎక్కువమందికి అందుబాటులో ఉంటుంది.అధిక డిమాండ్: ఎలక్ట్రానిక్స్, సోలార్ ప్యానెల్స్ వంటి పరిశ్రమల్లో దీనిని ఉపయోగిస్తారు. ఇది దీర్ఘకాల డిమాండ్‌ను పెంచుతుంది.పోర్ట్‌ఫోలియో విస్తరణ: స్టాక్స్, బాండ్లు లేదా రియల్ ఎస్టేట్ పోర్ట్‌ఫోలియోకు వెండిని చేర్చడం సమతుల్యతను ఇస్తుంది.సులభంగా అమ్మకం: వెండిని ఆన్‌లైన్‌లో, ఆఫ్‌లైన్‌లో సులభంగా కొనవచ్చు, అమ్మవచ్చు.వెండిలో పెట్టుబడి పెట్టడం దీర్ఘకాలం పాటు మీ సంపదను పెంచుకోవడానికి, భద్రపరచుకోవడానికి ఆచరణాత్మక మార్గం.

# గ్లోబల్ మార్కెట్లోకి పొకో ఎఫ్5 ప్రో.. ఇవీ స్పెషిఫికేషన్స్..!



ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ పొకో.. తన ఎఫ్ సిరీస్ 'పొకో ఎఫ్5 ప్రో 5జీ ఫోన్‌ను గ్లోబల్ మార్కెట్లో ఆవిష్కరించింది. ఒక్టాకోర్ క్వాల్ కామ్ స్నాప్ డ్రాగన్ 8ం జెన్ 1 ఎస్వోసీ ప్రాసెసర్, 120 హెర్ట్జ్ అమోలెడ్ డిస్ ప్లే విత్ సపోర్ట్ ఫర్ డోల్బీ విజన్ టెక్నాలజీతో వస్తున్నది. ఈ ఫోన్ ట్రిపుల్ రేర్ కెమెరా యూనిట్ కలిగి ఉంటుంది. 5160 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీ విత్ సపోర్ట్ 67 వాట్ల వైర్డ్ టర్బో చార్జింగ్ అండ్ 30 వాట్ల వైర్ లెస్ చార్జింగ్ తో వస్తుంది. పొకో ఎఫ్5 ప్రో 5జీ ఫోన్ 8జీబీ రామ్ విత్ 256 జీబీ ఇంటర్నల్ స్టోరేజీ వేరియంట్ దాదాపు రూ.36,000 (449 డాలర్లు) పలుకుతుంది. 12 జీబీ రామ్ విత్ 256 జీబీ ఇంటర్నల్ స్టోరేజీ వేరియంట్ సుమారు రూ.41,000 (499 డాలర్లు), టాప్ ఎండ్ మోడల్ 12 జీబీ రామ్ విత్ 512 జీబీ ఇంటర్నల్ స్టోరేజీ వేరియంట్ ఫోన్ సుమారుగా రూ.45 వేలు (549 డాలర్లు) పలుకుతుంది. గ్లోబల్ మార్కెట్లో ఎర్లీ బర్డ్ ఆఫర్ కింద ఈ ఫోన్లు 429 డాలర్లు, 449 డాలర్లు, 499 డాలర్లకు లభిస్తాయి. బ్లాక్, వైట్ కలర్ ఆప్షన్లలో ఈ ఫోన్ లభిస్తుంది. ఈ ఫోన్‌ను భారత్ మార్కెట్లో ఎప్పుడు ఆవిష్కరిస్తారన్న సంగతి వెల్లడించలేదు. అయితే, పొకో ఎఫ్5 5జీ ఫోన్ ఇప్పటికే భారత్ మార్కెట్లోకి వచ్చేసింది. 8జీబీ రామ్ విత్ 256 జీబీ ఇంటర్నల్ స్టోరేజీ వేరియంట్ ధర రూ.29,999 పలుకుతున్నది.

### ఇవీ పొకో ఎఫ్5 ప్రో 5జీ స్పెషిఫికేషన్లు

పొకో ఎఫ్5 5జీ ఫోన్‌లో మాదిరిగానే పొకో ఎఫ్5 ప్రో 5జీ ఫోన్‌లో కూడా సిమ్, సాఫ్ట్ వేర్, డిస్ ప్లే స్పెషిఫికేషన్లు ఉంటాయి. డ్యుయల్ (సిమ్) పొకో ఎఫ్5 ప్రో 5జీ ఫోన్ ఆండ్రాయిడ్ 13 బేస్డ్ ఎంఐయూఐ 14 వర్షన్‌పై పని చేస్తుంది. 6.67-అంగుళాల డబ్ల్యూక్యూహెచ్ డీ ం (1,440ఐ3,200 పిక్సెల్స్) ఫ్లో అమోలెడ్ డిస్ ప్లే విత్ 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేట్‌తో వస్తున్నది. 240 హెర్ట్జ్ టచ్ శాంప్లింగ్ రేట్, 1400 నిట్స్ పీక్ బ్రైట్ నెస్ కలిగి ఉంటది. పొకో ఎఫ్5 5జీ ఫోన్ ట్రిపుల్ రేర్ కెమెరా యూనిట్ తో వస్తున్నది. 64-మెగా పిక్సెల్ సెన్సర్, 8-మెగా పిక్సెల్ సెన్సర్ విత్ ఆల్ట్రా వైడ్ లెన్స్, 2-మెగా పిక్సెల్ సెన్సర్ విత్ మాక్రో లెన్స్ కెమెరాలు ఉంటాయి. సెల్ఫీల కోసం 16-మెగా పిక్సెల్ కెమెరా సెన్సర్ ఉంటుంది. పొకో ఎఫ్5 5జీ ఫోన్ మాదిరిగానే కనెక్టివిటీ ఆప్షన్లు ఉంటాయి.